AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపుటి : 16
సంచిక: 219
సోమవారం, జులై 13, 2026

aakshithanews | akshithatelugudaily | epaper.aakshitha.com

SIMULTANEOUSLY PUBLISHED FROM NALGONDA | RANGAREDDY | HYDERABAD | KHAMMAM | WARANGAL | MAHABUB NAGAR | KARIMNAGAR | NIZAMABAD | AMARAVATHI

చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్ | పేజీలు : 08 | వెల: రూ.5.00








# సురక్షితమైన రవాణా వ్యవస్థ లక్ష్యం

- దేశంలోనే నంబర్‌వన్ తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నార్కట్‌పల్లి-మునుగోడు సేతు బంధు (సీఆర్ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ జిల్లా అని అన్నారు.

మిగతా 3లో..

# భవిష్యత్ పాలనలో 'ఏఐ' విప్లవం

- ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక శిక్షణ
- డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం ముందడుగు
- ప్రణాళిక శాఖ, టీజీ మ్యాథ్‌తో కలిసి 'ఏఐ అప్‌స్కిల్లింగ్'

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా, ప్రభుత్వ సేవలను మరింత




వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేసే లక్ష్యంతో అత్యాధునిక 'కృత్రిమ మేధస్సు' సాంకేతికతను ప్రభుత్వ యంత్రాంగంలోకి ప్రవేశపెట్టేందుకు శ్రీకారం చుట్టింది. రేపటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, నేడే బలమైన పునాదులు వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దూరదృష్టితో, ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 'టీజీ మ్యాథ్' భాగస్వామ్యంతో ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు 'ఏఐ అప్‌స్కిల్లింగ్' మరియు 'కెపాసిటీ బిల్డింగ్' కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా అధికారులకు ప్రాక్టికల్ ఏఐ జనరేటివ్ ఏఐ అంశాలపై ప్రత్యక్ష శిక్షణతో పాటు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. తద్వారా ప్రభుత్వ సేవలను డిజిటల్ గవర్నెన్స్ ద్వారా మరింత మెరుగ్గా ప్రజలకు అందించడమే కాకుండా, పరిపాలనలో ఏఐని గేమ్‌చేంజర్‌గా

మిగతా 3లో..

# రైతులకు నీళ్లివ్వమంటే రక్తం పారిస్తవా

- సీఎం రేవంత్ రెడ్డి తీరు దారుణం
- బోధి పెవిలియన్లో రక్తపు మాటలా
- రైతులకు నీళ్లవ్వమంటే రక్తం పారిస్తవా
- మా రక్తం కావాలంటే వెనుకాడేటోళ్లంకాదు
- నీళ్లు ఇవ్వడానికి అడ్డమైతే రక్తమైనా ఇస్తం.
- సీఎం మాట్లాడే భాష ఇదేనా
- ఆరుగురిని చంపిన హంతకుడికి

రేవంత్రెడ్డికి తేడా ఏముంది?

- విషయం లేకనే బూతు మాటలతో రెచ్చిపోతున్నారు.
- సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతుల పంట పొలాల్లో నీళ్లు పారించండి ముఖ్యమంత్రి అంటే.. మా రక్తాన్ని పారిస్తా అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఇది ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన బాధ్యతేనా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నీళ్లు కావాలని మేం అడిగితే రక్తం కావాలె అని రేవంత్ రెడ్డి అడుగుతున్నరు. సరే నీకు రక్తం కావాలంటే కూడా ఇస్తం.. మేమేం వెనుకాడేటోళ్లం కాదు.. నీకు నీళ్లివ్వడా నికి అడ్డమైతే

మిగతా 2లో..

# చైనాలో బాబీ సైక్లోన్

## గజగజలాడుతున్న డ్రాగన్ కంట్రీ

- 144 కిలోమీటర్ల వేగంతో భీకర గాలులు
- తూర్పు చైనా తీరప్రాంత అల్లకల్లోలం
- కుండపోతగా వర్షాలు, పొంగిపొర్లుతున్న నదులు
- ప్రచండ గాలులకు కుప్పకూలిన చెట్లు, భవనాలు, విద్యుత్ స్తంభాలు

**ఢిల్లీ, జులై 12,అక్షిత ప్రతినిధి :**

చైనా తూర్పు తీర ప్రాంతాన్ని బాబీ అత చేస్తోంది. శనివారం రాత్రి ఈ భీకర తుపాన్ చైనా తీరాన్ని తాకడంతో ఆయా ప్రాంతాల్లో ఊహించని స్థాయిలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు. కురుస్తున్నాయి. తుపాన్ తీవ్రతను ముందే ఊహించిన చైనా ప్రభుత్వం,



అత్యంత వేగంగా స్పందించి తీర ప్రాంతాల నుంచి ఏకంగా 20 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఈ శతాబ్దపు అత్యంత తీవ్రమైన తుపాన్లలో ఒకటిగా భావిస్తున్న బాబీ కారణంగా చైనా వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించారు. రాజధాని బీజింగ్ తో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో సహాయక,

మిగతా 2లో..



# జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

- జులై 19న ఆల్-పార్టీ మీటింగ్

**ఢిల్లీ, జులై 12,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందు, అనగా జులై 19న ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ భేటీలో ప్రభుత్వం తన ఎజెండాను వివరించనుండగా, ప్రతిపక్షాలు తాము సభలో లేవనెత్తే కీలక అంశాలను ప్రస్తావించే ప్రస్తావించే అవకాశం ఉంది.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఈ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు జరగనున్నాయి. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు ఈ సమావేశాల్లో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

**ప్రతిపక్షాల్లో చీలికలు.. బలపడుతున్న ఎన్డీయే కూటమి**

ఈసారి పార్లమెంట్ సమావేశాలు ఉత్కంఠభరితంగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు ప్రతిపక్ష పార్టీలలో వచ్చిన అంతర్గత మార్పులు, చీలికలు సభలో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)లో

మిగతా 2లో..

# బ్యారేజీల పునరుద్ధరణ గాలికి వదిలేశారు

- రాజకీయాలను పక్కనబెట్టి కాళేశ్వరం నీళ్లివ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డికి రామచందర్ రావు లేఖ
- ఎన్ఎస్‌ఏ నివేదికను అడ్డం పెట్టుకుని తప్పుదారి పట్టిస్తున్నారు
- మేడిగడ్డలో నీటిని నిల్వ చేయకుండానే కన్నెపల్లి నుంచి ఎత్తిపోయొచ్చు
- ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటినా నిర్లక్ష్యమేనా
- ఎన్డీఎస్ఏపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారా?
- లేఖలో సీఎం రేవంత్‌ను ఏకిపడేసిన బీజేపీ స్టేట్ చీఫ్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. బ్యారేజీల పునరుద్ధరణను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవడం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక అడ్డుపెట్టుకుని ప్రజలను సీఎం రేవంత్రెడ్డి

మిగతా 2లో..



# లక్ష కోట్లు ఎక్కడ?

- రేవంత్‌పై కేంద్ర మంత్రికిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అధికా రంలోకి వస్తే కేసీఆర్ కుటుంబం నుంచి లక్ష కోట్ల రూపా యలు వసూలు చేస్తామని చెప్పారని, ఆ హామీ ఏమైందని

మిగతా 2లో..

# నీళ్లడిగితే.. నెత్తురు చల్లుతావా?

- రక్తం రుచి మరిగిన తోడేలు కాంగ్రెస్
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ నిప్పులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



రైతులు సాగునీరు అడుగుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 'నీళ్ల అడిగితే నెత్తురు చల్లుతా అంటావా... రక్త పిశాచీ !" అంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మిగతా 2లో..



# విద్యాభివృద్ధికి పూర్తి సహకారం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఐదు ఎకరాల విలువైన భూమి కేటాయింపు
- కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన విద్యకు చిరునామా : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్
- జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకు రావడంలో అందరి సమిష్టి కృషి ఫలించింది
- తాత్కాలిక భవనంలో త్వరలోనే తరగతుల ప్రారంభానికి చర్యలు
- చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి

**జగిత్యాల, అక్షితబ్యూరో:**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చల్ గల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని, భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో

మిగతా 2లో..

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# విద్యాభివృద్ధికి పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు. ఈ భూమి కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు.

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, 1983లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ, విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు. ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 42,661 మంది బోధనా సిబ్బంది, సుమారు ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.

తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు.

కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన, అందుబాటు విద్యకు ప్రతీకలని పేర్కొంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైన్యం, వాయుసేన, నౌకాదళం, పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రాధాన్యతతో పాటు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశాల్లో అవకాశం ఉంటుందని వివరించారు. రష్యా, నేపాల్, ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ, ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి, సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.

కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ఎంపీ అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడా మంజూరు చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ, మిగిలిన సమయంలో ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థ జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు.

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా



ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు.

జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని చెప్పారు. వాలంతరీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలు, ఇతర సౌకర్యాల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చల్ గల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్ ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# చైనాలో బావీ సైక్లోన్

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ చర్యలను అధికార యంత్రాంగం ముమ్మరం చేసింది. చైనాకు చెందిన బెజియాంగ్ ప్రాంత వాతావరణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది చైనాను తాడిన 9వ తుపాన్ గా బావీ వికా ర్డుకెక్కింది. శనివారం రాత్రి సుమారు 11 గంటల 20 నిమిషాల సమయంలో తూర్పు చైనాలోని జెజియాంగ్ ప్రాంత నీరాన్ని ఈ తుపాన్ తాకింది. చైనా ప్రభుత్వ అధికారిక వార్తా సంస్థ పిస్తువా కథనం ప్రకారం.. యుహువాస నగర తీర ప్రాం తాన్నీ తాకిన సమయంలో గాలుల వేగం సెకనుకు 400 మీటర్లుగా నమోదైంది. అంటే గంటకు దాదాపు 144 కిలోమీ టర్ల వేగంతో భీకర గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి తీర ప్రాంతాల్లోని చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

**తైవాన్, జపాన్ పై కూడా ప్రభావం**

ఈ బావీ తుపాన్ ప్రభావం కేవలం చైనా పైనే కాకుండా పొరుగున ఉన్న చైవాస్. జపాన్ దేశాలపై కూడా బలంగా పడింది. తైవాన్ సెంట్రల్ వెదర్ అడ్మినిస్ట్రేషన్ తెలిపి వివరాల ప్రకారం... శనివారం తైవాస్ ఉత్తర భాగం గుండా ఈ తుపాన్ ప్రయాణించినప్పుడు జరిగిన వివిధ ప్రమాదాల్లో కనీసం 113 మంది గాయపడ్డారు.

అక్కడ ముందస్తు చర్యల్లో భాగంగా 14,200 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తైవాన్ వ్యాప్తంగా శనివారం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు

సెలవు ప్రకటించారు. మరోవైపు జపాన్లోని ఒకినావా ప్రాంతానికి చెందిన దక్షిణ దీవుల్లో సముద్ర అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతుండటంతో అధికారులు తీరప్రాంత వాసులను హెచ్చరించారు. భద్రతా కారణాల దృష్టాల ప్రాంతంలో నడిచే 200 కి పైగా విమాన సర్వీ సులను రద్దు చేశారు.

**కుండపోత వర్షాలు**

పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారడంతో చైనా జాతీయ వాతావరణ కేంద్రం తమ దేశంలోని నాలుగు అంచెం హెచ్చరికల వ్యవస్థలో అత్యున్నత స్థాయి ప్రమాద సూచిక అయిన రెడ్ అలర్ట్ ను జారీ చేసింది. వరాల కోసం రేడ్ అలర్ట్ ప్రకటించడంతో పాటు తుపాన్ తీవ్రత దృష్ట్యా ఆరెంజ్ ఆల్న కూడా అమలులోకి తెచ్చింది, రాబోయే 24 గంటల్లో జెజియాంగ్, ఉత్తర పుజియాన్, ఈశాన్య జియాంగ్సీ, దక్షిణ అన్హుయ్ వంటి దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావం రాజధాని బీజింగ్, హెబీ ప్రాంతాలపై కూడా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

# లక్ష కోట్లు ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కాచిగూడ డివిజన్లో ఆదివారం నిర్వహించిన పాదయాత్ర అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబ సభ్యులతో రేవంత్ రెడ్డికి రహస్య సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ సంస్థలు లేవా? లేక విచారణను ప్రభుత్వం ఉద్దే శపూర్వకంగా అడ్డుకుంటోందా? అని నిలదీశారు. బీజేపీ ఎంపీలు, ప్రజాప్రతినిధులను విమర్శించే ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోమవారం నుంచి రెండు రోజుల పాటు 'సింగరేణి భరోసా యాత్ర' నిర్వహిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు.

# నీళ్లడిగితే.. నెత్తురు చల్లుతావా?

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రక్తం రుచిమరిగిన తోడేలు కాంగ్రెస్ పార్టీ అని, అరవై ఏళ్లుగా ఈ ప్రాంతాన్ని పీడించి రక్తం తాగినా వారి దాహం ఇంకా తీరలేదా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జరిగిన అణచివేతను ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో ఎన్ కౌంటర్ల పేరుతో తెలంగాణ పిల్లలను పిట్టల్లా కాల్చిపారేసిన నరహంతకులు కాంగ్రెస్ వారేనని ఆరోపించారు. 1952లో ఏడుగురు యువకులను, 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది ముద్దుబిడ్డలపై తూటాలు కురిపించి రక్తం కళ్లజూసిన ఖూనీకోర్లు వారేనన్నారు. మలిదశ పోరాటంలో సైతం వేయి మంది యువకుల బలిదానాలకు కాంగ్రెస్ పార్టీయే కారణమని, వారి చేతులకు తెలంగాణ బిడ్డల నెత్తుటి మరకలు అంటుకున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# రైతులకు నీళ్లవ్వమంటే రక్తం పారిస్తవా

(మొదటి పేజీ తరువాయి)

మేం రక్తం ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం రేవంత్ భాష శాడిస్టులు మాట్లాడే భాషలా ఉందన్నారు.

బోధి పెవిలియన్ ఇవేనా మాటలు..

"సీఎం మాటలు వింటే ఆయనలో ఒక సైకో కనిపిస్తున్నారు. పొలాల్లో నీళ్లు పారించమంటే బూతులు పారిస్తున్నారు. నిన్న బోధి పెవీలియన్లో మాట్లాడిండు.. పేరేమో బోధి పెవీలియన్.. మాటలేమో హింసను ప్రేరేపించి హింసను తలపించే మాటలు.. ఆ మధ్య హిట్లర్ తనకు ఆదర్శం అన్నాడు. అందుకే హిట్లర్ తరహాలో హంతక భాష మాట్లాడుతున్నడు. కానీ, ఒకటి మాత్రం నిజం.. ఫైనల్గా పాపం పండిన్నాడు హిట్లర్కు ఏ గతి పట్టిందో.. రేవంత్ రెడ్డి నీకు కూడా అదే గతి పడ్తాది" అని హరీష్ రావు హెచ్చరించారు. హంతకుడికి, రేవంత్ రెడ్డికి తేడా లేదు..

"ఇలాంటి భాష ఎవరు మాట్లాడుతరు.. ఫ్రస్టేషన్ ఉన్నవాళ్లు.. విషయం లేనటువంటి వాళ్లు.. సమాధానం చెప్పలేనటువంటి వాళ్లు.. సమాధానం ఉంటే, విషయముంటే, పరిజ్ఞానం ఉంటే సత్తా ఉంటే విషయం మీద మాట్లాడుతరు.. జారుడు బండ మీద జారి పోతున్నవ్. ఓటమి తప్పదని ఫ్రస్టేషన్లో ఊగిపోతున్నవ్. బూతు భాష మాట్లాడుతున్నవ్ . నిజంగా విషయముంటే ఒప్పిస్తవ్.. మెప్పిస్తవ్. విషయం లేదు కనుకనే బూతులను అందుకుంటున్నవ్ అని రాష్ట్ర ప్రజలందరూ అర్థం చేసుకుంటున్నారు. సీఎం మాటలు విన్న తర్వాత షాబాద్లో ముగ్గురు పసిపిల్లలను, ముగ్గురు పెద్దవాళ్లను ఆరుగురిని గొంతు కోసి కిరాతకంగా హత్య చేసిన ఆ రాజ్ కుమారు.. రేవంత్ రెడ్డికి మధ్య పెద్ద తేడా కనిపించడం లేదు" అని హరీష్ రావు మండిపడ్డారు.

# జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. లోక్‌సభలో ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు 'నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో విలీనమయ్యారు. వీరంతా లోక్‌సభలో తమకు ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే, ముగ్గురు రాజ్యసభ ఎంపీలూ తమ పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అటు శివసేన(యూబీటీ) ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు అంతకుముందే బీజేపీ గూటికి చేరడం గమనార్హం.

**సభను కుదిపేయనున్న కీలక అంశాలు**

ఈ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై సభలో రగడ జరిగే అవకాశం ఉంది.

1. NEET-UG పేపర్ లీక్ ఉదంతం: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీక్ వ్యవహారాన్ని ప్రతిపక్షాలు ప్రధానంగా ప్రస్తావించనున్నాయి.

2. ఆపరేషన్ సిందూర్, ప్రివిలేజ్ మోషన్: 'ఆపరేషన్ సిందూర్' ప్రాణనష్టానికి సంబంధించి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయనపై బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్(సభా హక్కుల ఉల్లంఘన) నోటీసు ఇచ్చింది.

**130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఉత్కంఠ**

ఈ సెషన్‌లో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న మరో కీలక అంశం 130వ రాజ్యాంగ సవరణ బిల్లు. తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ.. వరుసగా 30 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో(జైల్లో) ఉంటే, సదరు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి లేదా కేంద్ర/రాష్ట్ర మంత్రులు స్వయంచాలకంగా తమ పదవులను కోల్పోవాలనే నిబంధనను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.

ఈ బిల్లును పరిశీలిస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ జులై 17న తన నివేదికను ఆమోదించి, పార్లమెంట్‌కు సమర్పించే అవకాశం ఉంది. ఈ నిబంధనపై రాజకీయంగా పెద్దఎత్తున చర్చ నడుస్తోంది.

ఇలాంటి భారీ ఎజెండాతో కేంద్ర ప్రభుత్వం, పదునైన అస్త్రాలతో ప్రతిపక్షాలు సిద్ధమవుతుండటంతో.. దాదాపు మూడు వారాలపాటు ఈ వర్షాకాల సమావేశాలు అత్యంత వేడిగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

# అయోధ్య విరాళాల చోరీ

**దేశవ్యాప్త సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన కేజ్రీవాల్**

**భక్తుల నమ్మకాన్ని బీజేపీ-ఆరెస్సెస్‌లు వమ్ము చేశాయని కాంగ్రెస్ ఆరోపణ**

**- దేశ ప్రజలు వారిని ఎప్పటికీ క్షమించరని వ్యాఖ్య**

**- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్**

ఢిల్లీ, జులై 12,అక్షిత ప్రతినిధి :

అయోధ్య రామమందిరం విరాళాల చోరీ ఘటనకు బాధ్యులైనవారిని శిక్షించాలని కోరుతూ ఆప్ సంతకాల సేకరణ చేపట్టింది. ఢిల్లీలో ఆప్ నిర్వహించిన సుందరకాండ పారాయణ కార్యక్రమంలో మాజీ సీఎం కేజ్రీవాల్, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా తదితరులు పాల్గొన్నారు. రామమందిరంలో కానుకల చోరీకి పాల్పడినవారికి కఠినశిక్ష పడాలని హనుమంతుడిని ప్రార్థించినట్లు కేజ్రీవాల్ చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. విరాళాల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాపాడటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో ప్రజలు కఠిన చర్యలు ఆశించగా, దానికి బదులుగా నిందితులను రక్షించే ప్రయత్నాలనే జరుగుతున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ఈ ఉద్యమంలో చేరాలని కేజ్రీవాల్? ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాదు, ఈ కేసులు న్యాయం జరిగే వరకు తన ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

ఆప్? సుందరకాండపై బీజేపీ విమర్శలు

అయితే, ఆప్ నిర్వహించిన సుందరకాండ పారాయణం కార్యక్రమంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. కేవలం తన రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే కేజ్రీవాల్ సుందరకాండ పారాయణం పేరుతో రాజకీయ జిమ్మిక్కు చేస్తున్నారని ఆరోపించింది. భవిష్యత్తులో పంజాబ్ తదితర రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకే కేజ్రీవాల్ ఈ కార్యక్రమాలను వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నారని విమర్శించింది.

'మోదీ మౌనం వీడడంలేదు'

మరోవైపు, అయోధ్య రామాలయంలో కానుకల చోరీపై కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎదురుదాడి పెంచింది. ఈ అంశంపై ప్రధాని మోదీ ఎందుకు నోరు విప్పటం లేదని నిలదీసింది. భక్తుల నమ్మకాన్ని వమ్ముచేసిన బీజేపీ, ఆర్?ఎస్?ఎస్?లను ప్రజలు ఎప్పటికీ క్షమించరని ప్రతిపక్ష పార్టీ హెచ్చరించింది. ప్రతి చిన్న విషయానికి క్రెడిట్ తీసుకునే ప్రధాని మోదీ, అయోధ్య రామాలయంలో కానుకల చోరీపై ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



జైరాంరమేశ్ ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేవలం కంటితుడుపు చర్య అని ఎక్స్?లో ఆరోపించారు. ఆలయం హుండీ నుంచి ప్రతిరోజూ లక్షలాది రూపాయలు మాయమైనట్లు ప్రాథమిక నివేదికలో సిట్ తేల్చిందన్నారు. ఇది కొంతమంది ఉద్యోగుల పని మాత్రమే కాదని జైరాం రమేష్ అన్నారు. ఈ వ్యవహారంలో అసలు రహస్యాలను దాచిపెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో స్వతంత్ర దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని జైరాం రమేష్ డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లేవనెత్తనున్నట్లు చెప్పారు.

# బ్యారేజీల పునరుద్ధరణ గాలికి వదిలేశారు

(మొదటి పేజీ తరువాయి)

తప్పుదోవ పట్టి స్తున్నారని అన్నారు. మేడిగడ్డలో నీటిని నిల్వచేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తి పోవచ్చని తెలిపారు. రాజకీయాలు పక్కనబెట్టి ప్రజల కోసం కాళేశ్వరం నీటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి రామచంద్రరావు లేఖ రాశారు.



**రెండున్నరేళ్లు దాటినా పనులేవీ..**

ఎన్డీఎస్ఏ సిఫారసులను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రించిందనిబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. దీనివల్ల రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటినా ఎన్ఎస్ఎస్ఏ సిఫారసులను అమలు చేయ లేదని విమర్శించారు. బ్యారేజీ పునరుద్ధరణ పునులను రెండేళ్లలోనే పూర్తి చేయవచ్చని నిపుణులు సూచించినప్పటికీ.. ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. దీని ఫలితంగా మూడు బ్యారేజీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదని పేర్కొన్నారు. గోదావరి జలాల్లో సుమారు 200 టీఎంసీల నీటిని వినియోగించుకో లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

**ఎన్డీఎస్ఏపై నెపం పెట్టొద్దు..**

కాళేశ్వరం పునరుద్ధరణ బాధ్యతను ఎన్డీఎస్ఏ కమిటీపై నెట్టేయడాన్ని సైతం రామచంద్రరావు లేఖలో తప్పుబట్టారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ మార్గదర్శకాలు మాత్రమే చేస్తుందని.. పునరుద్ధరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏ కమిటీపై బాధ్యతను నెట్టేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని మండిప డ్డారు. మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని రామచందర్ రావు తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ వేగంగా పూర్తి చేసి ఉంటే.. ఉత్తర తెలంగాణలో 20 నుంచి 25 లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్కు 10 టీఎంసీల తాగునీరు అందించే ఉండేదని పేర్కొన్నారు. విజిలెన్స్ కమిషన్, జస్టిస్ పీసీ ఘోష్ నివేదికలను ఎందుకు బహిర్గతం చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని రామచందర్ రావు ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించి రాష్ట్ర ప్రజలకు గోదావరి జలాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

**- రక్షణ రంగంలో కేంద్రం కీలక సంస్కరణలు**

**అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీలో ప్రైవేట్ కంపెనీలకు అవకాశం**

**- రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కేంద్రం కొత్త వ్యూహం**

**- ఎగుమతులు, స్వదేశీ తయారీ సామర్థ్యం పెంపే ప్రధాన లక్ష్యం**

ఢిల్లీ, జులై 12,అక్షిత ప్రతినిధి :

దేశ రక్షణ రంగంలో మరో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితమైన క్షిపణుల తయారీలో ఇకపై ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా భారత రక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, దేశ సాయుధ బలగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం పెరగడంతో పాటు రక్షణ ఎగుమతులు కూడా మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని క్రమంగా పెంచుతోంది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకాదళానికి అవసరమైన పరికరాల తయారీలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది. ఇప్పుడు అత్యంత వ్యూహాత్మకంగా భావించే క్షిపణుల తయారీలోనూ ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)పై ఉన్న ఉత్పత్తి భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం భారత సాయుధ బలగాలతో పాటు మిత్రదేశాల నుంచి కూడా స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. అయితే ఆ అవసరాలన్నింటినీ ఒక్క బీడీఎల్ మాత్రమే తీర్చడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ కంపెనీలను కూడా తయారీ ప్రక్రియలో భాగం చేయాలని కేంద్రం ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. మొదటి దశలో గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీకి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఐకామ్, అదానీ గ్రూప్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్,



మహీంద్రా గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.

అస్త్ర మార్క్-2 క్షిపణిని డీఆర్డీవో అభివృద్ధి చేసింది. ఇది దృశ్య పరిధికి అవతల ఉన్న లక్ష్యాలను కూడా సమర్థంగా ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనా అభివృద్ధి చేసి పాకిస్థాన్‌కు అందించిన ౹ా-15జు దీర్ఘశ్రేణి క్షిపణికి దీటుగా ఈ క్షిపణిని రూపొందించారు. భారత వైమానిక దళంలోని తేజస్ మార్క్-1ఏ, మిగ్-29, సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణిని అనుసంధానించనున్నారు. భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర క్షిపణిపై విదేశీ దేశాలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. ఇండోనేసియా ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో భవిష్యత్తులో రక్షణ ఎగుమతులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అస్త్ర మార్క్-2తో ప్రారంభమయ్యే ఈ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తర్వాత మరింత విస్తరించాలని కేంద్రం యోచిస్తోంది. రెండో దశలో ప్రళయ్ వంటి శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కూడా ప్రైవేట్ రంగానికి అవకాశం కల్పించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డీఆర్డీవో అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణి అత్యాధునిక సాంకేతికతతో రూపొందింది. డబుల్ ఇంజిన్ వ్యవస్థతో పనిచేసే ఈ క్షిపణి ధ్వని వేగానికి ఆరు రెట్లు అధిక వేగంతో ప్రయాణించి సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. భవిష్యత్తులో భారత సైన్యానికి ఇది కీలక ఆయుధంగా మారనుంది.

ప్రస్తుతం దేశ రక్షణ వ్యవస్థలో దీర్ఘశ్రేణి భూతల లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్, 300 కిలోమీటర్ల పరిధి కలిగిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ పినాక వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను కూడా భారత్ అభివృద్ధి చేస్తోంది. వీటితో పాటు ప్రళయ్ క్షిపణి కూడా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇటీవలి కాలంలో జరిగిన సైనిక పరిణామాలు కూడా క్షిపణుల ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చూపించాయి. ఆపరేషన్ సిందూర్‌తో పాటు ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో క్షిపణులు, డ్రోన్లు మౌలిక సదుపాయాలపై ఎంతటి ప్రభావం చూపగలవో ప్రపంచం గమనించింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## జవహర్ నవోదయ విద్యాలయం 6 వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల అక్షిత న్యూస్:**
2026-27 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ ఎంపిక పరీక్షకు అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు (హెచ్ టి టి పి సి బి //ఎస్ సి ఐటి ఎంఎస్. ఆర్ సి ఐ ఎల్. గవర్నమెంట్ డాట్. ఇన్/ఎన్ వి ఎస్, మరియు హెచ్ టి టి పి ఎస్/ నవోదయ. గవర్నమెంట్ ఇన్/ఎన్ వి ఎస్ గవర్నమెంట్. హెచ్టిఎంఎల్ ద్వారా జులై 31.2026లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ ఎంపిక పరీక్షను 2026 నవంబర్ 28 న నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.
అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.

## ప్రశ్నరావణ్‌పై పెట్టిన ఉపా కేసుని ఎత్తివేయాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**
యూట్యూబర్ ప్రశ్నరావణ్ పై పెట్టిన ఉపా కేసుని ఎత్తివేయాలని ఎన్‌ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం సాయంత్రం ప్రజాసంఘాల నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రశ్నించే యూట్యూబర్స్ ను, జర్నలిస్టులను, నిజాలను మాట్లాడకుండా చేయటానికి చేస్తున్న నిర్బంధ కార్యక్రమాలలో భాగంగా ప్రశ్న రావణ్ ను అరెస్టు చేసి ఉపా కేస్ పెట్టటాన్ని ఆర్టికల్ 14 ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛను హరించటం, ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును నిరాకరించటం జరిగింది,




కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యక ఉద్యమాలను కార్మిక ఉద్యమాలను ప్రజా ఉద్యమాలను అనుచడానికి ప్రవేశపెట్టిన ఉపచట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ఇప్పటికే ఉపచట్టం కింద అరెస్టు చేసిన వేలాదిమంది ఆదివాసులను ప్రజాస్వామిక వాదులను విడుదల చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. నిరసన కార్యక్రమంలో నిర్బంధ వ్యతిరేక కమిటీ రాష్ట్ర కన్వీనర్ రవిచంద్ర, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.రామయ్య, ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ జె.రాజు, సత్యనారాయణరావు, జ్వాలా వెంకటేశ్వర్లు, కుందా శ్రీనివాస్, నారాయణరెడ్డి, బాలస్వామి పాల్గొన్నారు

## లోకేశ్వరంలో వైభవంగా గంగ నీళ్ల జాతర...

**-పవిత్ర గంగ జలాలతో గ్రామదేవతలకు జలాభిషేకం**

**వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని గ్రామ దేవతలకు మొక్కులు...**

**లోకేశ్వరం, జులై 12 అక్షిత న్యూస్:**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించే.గంగ నీళ్ల జాతర ఆదివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ ముగిసింది. వరుణ దేవుని కృపతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని,గ్రామస్థులంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ సర్పంచ్ విడిసి గ్రామస్థులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ ఏడాది జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉదయం మండలంలోని పిప్రి గ్రామ సమీపంలో గల గంగమ్మ తల్లి ఒడికి చేరుకున్నారు.అక్కడ ప్రత్యేక



పూజలు నిర్వహించి,పవిత్ర గంగ జలాలను కలశాలలో సేకరించారు.అనంతరం అక్కడి నుంచి లోకేశ్వరంలోని గ్రామ దేవతల ఆలయాల వరకు మంగళహారతులు,డప్పు చప్పుళ్ల,నడుమ జలకలశాల ఊరేగింపు కన్నులపండువగా సాగింది. ఊరేగింపు పొడవునా శివసత్తుల పూనకాలు భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తాయి.
గ్రామ దేవతల ఆలయాలకు చేరుకున్న అనంతరం గంగమ్మ తల్లి ఒడి నుండి తెచ్చిన పవిత్ర జలాలతో గ్రామ దేవతలకు అర్చకులు అభిషేకాలు,అర్చనలు జరిపారు.జాతరకు వెళ్లిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు విడిసి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు...

## సురక్షితమైన రవాణా వ్యవస్థ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నార్కట్‌పల్లి-మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.
తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. నార్కెట్ పల్లి మండలంలో 600 కోట్లతో హ్యాం రోడ్లను,4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు .
2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్పల్లి మండల ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, సేతు బందు సిఆర్ఐఎఫ్ చీఫ్ వసంత నాయక్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.




## రూ.40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మండలాల లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ భోస్లే నారాయణరావు పటేల్...**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**

**లోకేశ్వరం, జులై 12 అక్షిత న్యూస్ :**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ భోస్లే నారాయణరావు పటేల్ అన్నారు.ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 100 మంది లబ్ధిదారులకు రూ. 40 లక్షల విలువైన చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా భోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సీఎంఆర్ఎఫ్ నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు.వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో తమకు సకాలంలో ఆర్థిక సాయం అందించినందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పేదల బాధలను గుర్తించి నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డికి, నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావుకు,ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వేద్మ బొజ్జుకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ భోస్లే నారాయణరావు పటేల్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
?ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## భవిష్యత్ పాలనలో 'ఏఐ' విప్లవం



(మొదటి పేజీ తరువాయి)

మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది.
భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక సంస్థ ఈ 'టీజీ మ్యాథ్'. ఇది భారతదేశంలోని ప్రముఖ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందింది.
ప్రణాళిక శాఖతో కలిసి పనిచేస్తున్న ఈ సంస్థ, రాష్ట్రంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే 180కి పైగా ఏఐ స్టార్టప్‌లకు అండగా నిలుస్తూ, వినూత్న ఆలోచనలను ఆర్థిక వ్యవస్థకు, సామాజిక ప్రయోజనాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతోంది. పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని విస్తరించడం, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడం టీజీ మ్యాథ్ ప్రధాన లక్ష్యాలు. ఏఐ రంగంలో తెలంగాణను దేశంలోనే ముందంజలో ఉంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ శిక్షణా కార్యక్రమం కేవలం నైపుణ్యాల పెంపుకే పరిమితం కాకుండా, డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగుగా నిలుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ ప్రయత్నాలు భవిష్యత్ పాలనలో ఏఐ వినియోగాన్ని మరింత విస్తరించి, ప్రజలకు మెరుగైన ఫలితాలను అందిస్తాయని ఆశిస్తోంది.

## ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

- **నిర్దేశిత గడువులోగా ఓటర్ల గణన పూర్తి కావాలి రాజూరలో తహసీల్దార్ తనిఖీ...**




**లోకేశ్వరం, జులై 12 అక్షిత న్యూస్ :**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని లోకేశ్వరం తహసీల్దార్ సూర్యారావు,ఆదేశించారు. ఆదివారం లోకేశ్వరం మండల పరిధిలోని రాజూర గ్రామంలో గల పోలింగ్ స్టేషన్ నెం.188, 189,190లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ఓటర్ల కొరకు కల్పించిన కనీస వసతులు, ఫారాల నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు.అనంతరం బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు)సూపర్‌వైజర్లు, గ్రామ పెద్దలతో సమావేశమై కార్యక్రమ పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సూర్యారావు మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను, మార్గదర్శకాలను బీఎల్ఓలు తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఫారాల స్వీకరణ, పరిశీలన, డిజిటైజేషన్ ప్రక్రియల్లో ఎక్కడా చిన్నపాటి పొరపాట్లకు కూడా తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరునూ వ్యక్తిగతంగా సంప్రదించి, వంద శాతం ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపరిమితిలోనే ఈ ప్రక్రియను విజయవంతంగా ముగించాలని బీఎల్ఓలను ఆదేశించారు.

**ఆలస్యం చేయవద్దు..**

క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కొంతమంది ఓటర్లు ఇంకా సమయం ఉంది కదా అనే భావనతో ఫారాలను తిరిగి అందజేయడంలో ఆలస్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తహసీల్దార్ సూర్య రావు,తెలిపారు. మండలంలోని ఓటర్లందరూ తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి, ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ఓటర్లు సకాలంలో సహకరిస్తేనే గడువులోగా దోషరహిత, కచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి వీలవుతుందని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు...

## రాబోయేది మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే

**కాంగ్రెస్ గూటికి ఫత్తేపూర్, వేపూర్ సర్పంచులు**

**కాంగ్రెస్ తోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం**

**న్నికలో హామీ ఇచ్చాం ,**

**25 లక్షల రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ చేశాం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో ఫత్తేపూర్, వేపూర్ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా జరగని అభివృద్ధి కేవలం ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి , ప్రస్తుతం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, తమతమ గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని భావించి హన్వాడ మండలంలోని వేపూర్ గ్రామ సర్పంచ్ నాయికోట చెన్నయ్య, మరియు వార్డు సభ్యులు, మహబూబ్ నగర్ మండలం ఫత్తేపూర్ సర్పంచ్ పి అశోక్ యాదవ్, మరియు వార్డు సభ్యులు నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. వారే కాదు మాచన్ పల్లి,టంకర గ్రామాల నుండి సైతం బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెయ్యి మంది కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతో గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర యేండ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 200 యూనిట్ల అందిస్తున్నామని చెప్పారు. అంతేకాదు ఎన్నికల హామీ మేరకు 25 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తి చేశామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేస్తున్నామని అలాగే ఎస్టీ ఎస్సీ సబ్ ప్లాన్ కింద గ్రామంలో సిసి రోడ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, యాదిరెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల సోషల్ మీడియా కన్వీనర్ బ్యాగరి అరేందర్, హన్వాడ మండల మండల బిసి సెల్ చైర్మన్ కర్రెల్ల తిరుపతయ్య, నాయినోని పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతయ్య , భాస్కర్, శ్రీనివాసులు, గోవింద్ యాదవ్, పుల్పొని పల్లి గ్రామ అధ్యక్షులు బోడ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





**తెలంగాణ ప్రభుత్వము**
**రెవిన్యూ(భూ సేకరణ) శాఖ**
**కలెక్టర్, జనగాం గారి ప్రాథమిక ప్రకటన**

**ఫారం - VI**

(చట్టం- 30/2013 లోని సెక్షన్ 11 (1) సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం
యస్.డి.సి. ఫైల్ నెం. B/54/2026 తేది: 09.07.2026
కలెక్టర్, ఫైల్ నెం. G2/1596/2026 తేది: 10.07.2026
గెజిట్ నెం. JN/LA/29/2026 తేది: 11.07.2026

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జనగాం జిల్లా పాలకుర్తి మండలము మల్లంపల్లి గ్రామములో ఉన్న భూమి మొత్తం విస్తీర్ణం 2.31 ¼ గుంటలు దేవాదుల ప్రాజెక్ట్ లో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి) భాగంగా 1 ఆర్ ఆఫ్ 4 ఆర్ మైనర్ ఆఫ్ 7 యల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్ కి మీ 0.000 నుండి కి మీ 0.635 టి. ఈ. వరకు కెనాల్ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందుని భావించినందున భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 30/ 2013 లోని సెక్షన్ 11 (1) అనుసరించి ప్రకటన జారి చేయనైనది.
అంతేకాక, పై నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013 లోని అధ్యాయం-II (సామాజిక ప్రభావ మదింపు) మరియు అధ్యాయం-III (ఆహార భద్రతకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు) అమలులో నుండి, తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం 21 ఆఫ్ 2017) ద్వారా చేర్చబడిన సెక్షన్-10A ప్రకారం, జి.ఓ.ఎం.ఎస్. నెం.63, రెవెన్యూ శాఖ, తేదీ: 29.07.2017 ప్రకారం మినహాయించబడినందున, ఈ భూసేకరణకు అధ్యాయం-II మరియు అధ్యాయం-III నిబంధనలు వర్తించవు.
ఈ భూసేకరణ కారణంగా మొత్తం కుటుంబాలు శూన్యం (Nil) మాత్రమే నిర్వాసితులయ్యే అవకాశం ఉన్నందున, ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జనగామ గారిని అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడమైనది.
అందువల్ల, దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న జనగాం జిల్లా పాలకుర్తి మండలము మల్లంపల్లి గ్రామములోని సుమారు ఎకరాలు 2.31¼ గుంటల భూమిని పై ప్రజాప్రయోజనం కొరకు భూసేకరణ చేయుటకు ఈ ద్వారా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

**అనుభందము**

**1 ఆర్ ఆఫ్ 4 ఆర్ మైనర్ ఆఫ్ 7 యల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్**

గ్రామము: మల్లంపల్లి మండలం: పాలకుర్తి జిల్లా: జనగాం

| క్ర. సంఖ్య | సర్వే నంబర్ | టైటిల్ రకం | భూమి రకం మెట్ట / తరి | భూ సేకరణ విస్తీర్ణము | ఆస్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామా | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 52 | పట్టా | ఖుష్కి | 0.0275 | గుగులోతు మల్లేశం తండ్రి నర్సింహ | |
| | | | మొత్తం | 0.0275 | | |
| 2 | 50 | పట్టా | ఖుష్కి | 0.1175 | దూదేకుల దాదా సాహెబ్ తండ్రి నాసర్ | |
| 3 | 50 | పట్టా | ఖుష్కి | 0.29 | యం.డి. యాకుబ్ తండ్రి నాసర్ | |
| | | | మొత్తం | 1.0075 | | |
| 4 | 375 | పట్టా | ఖుష్కి | 0.0225 | బాట | |
| 5 | 375 | పట్టా | ఖుష్కి | 0.07 | భూక్య లచ్మ తండ్రి భూక్య | |
| | | | మొత్తం | 0.0925 | | |
| 6 | 376 | పట్టా | ఖుష్కి | 0.1325 | భూక్య లచ్మ తండ్రి భూక్య | |
| 7 | 376 | పట్టా | ఖుష్కి | 0.155 | కర్ల సమ్మయ్య తండ్రి సోమయ్య | |
| 8 | 376 | పట్టా | ఖుష్కి | 0.145 | గర్వందుల కవిత భర్త కుమార స్వామి | |
| 9 | 376 | పట్టా | ఖుష్కి | 0.1225 | గర్వందుల కవిత భర్త కుమార స్వామి | |
| | | | మొత్తం | 1.155 | | |
| 10 | 373 | పట్టా | ఖుష్కి | 0.015 | గర్వందుల కుమార్ (స్వామి) తండ్రి వెంకటయ్య | |
| 11 | 373 | పట్టా | ఖుష్కి | 0.005 | బాట | |
| 12 | 373 | పట్టా | ఖుష్కి | 0.0025 | గర్వందుల కుమార్ తండ్రి వెంకటయ్య | |
| 13 | 373 | పట్టా | ఖుష్కి | 0.0075 | గర్వందుల కుమార్ (స్వామి) తండ్రి వెంకటయ్య | |
| | | | మొత్తం | 0.03 | | |
| | | | పూర్తి మొత్తం | 2.3125 | | |

**వృక్షములు /నిర్మాణములు**

గ్రామము: మల్లంపల్లి మండలం: పాలకుర్తి జిల్లా: జనగాం

| వ. సం. | సర్వే నం | విస్తీర్ణం | ఆస్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామా | వృక్షములు | | నిర్మాణములు | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | రకము | సంఖ్య | రకము | ప్లీన్త్ ఏరియా /సంఖ్య | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 376 | 0.155 | | వేప | 01 | - | - | |
| 2 | 376 | 0.145 | | - | - | పైప్ లైన్ | 01 | |
| 3 | 376 | 0.1225 | | - | - | పైప్ లైన్ | 01 | |

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమములోని సెక్షన్ 11 (1) ప్రకారం సంబందిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారిచేయనైనది.
భూమి యెక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యలయము వేళలలో తనిఖి చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం /జిల్లా కలెక్టర్, జనగాం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబదించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఎదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కోలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమంతిచ నైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జనగాం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారి చేసిన తేది నుండి ఆ ప్రకటణలో ఉపహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు అమ్మకం తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధింత భూ యజమానులకు ఏమైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి యల్ ఎ. ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారిచేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియుంది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూ సేకరణ ఎల్.ఎ. ఆర్ & ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్ జనగాం
సం/- అదనపు కలెక్టర్ , జనగాం
సం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR RO.NO: 476/LA/PP/Advt/Pub/2026-27

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




## శాకాంబరి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని,భద్రకాళి అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత,ఆలయ ప్రధాన అర్చకులు శేషు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

ఈ సందర్భంగా జూలై 15 నుంచి 29 వరకు శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో వైభవంగా నిర్వహించనున్న శాకాంబరి నవరాత్రి మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యేకి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని అందించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మహోత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. నవరాత్ర ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దర్శనం, తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## సింగరేణికి భరోసా కార్మికులకు భవిష్యత్‌కు భద్రత

**-పాగర్తి సుధాకర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** కిషన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయ్యాలని బీజేపీ నేలకొండపల్లి మండల పార్టీ శ్రేణులకు బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కమిటీ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ



కేంద్ర బొగ్గు ఘనుల శాఖ కేంద మంత్రి జి కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు సమక్షంలో నిర్వహిస్తున్న సింగరేణి భరోసా యాత్ర విజయవంతం కావాలని సింగరేణి కార్మికుల సంక్షేమం ఉద్యోగ భద్రత పారదర్శక పరిపాలన బొగ్గు పరిశ్రమ అభివృద్ధి తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనే ఈ యాత్ర లక్ష్యం అని ప్రతి సింగరేణి కార్మికుడికి అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందనే సందేశాన్ని ఈ భరోసా యాత్ర ప్రజల్లోకి తీసుకెళ్తుందని సింగరేణి బలోపేతమే తెలంగాణ అభివృద్ధికి పునాది.

సింగరేణి కార్మికుడే దేశ ప్రగతికి వెన్నెముకని అన్నారు.

## సింగరేణి భరోసా యాత్రను విజయవంతం చేయండి

**బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్**

**అక్షిత న్యూస్ జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (కాటారం) :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి భరోసా యాత్ర ను విజయవంతం చేయాలని బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రలో భాగంగా మంగళవారం రోజున భూపాలపల్లి జిల్లా మలహరి మండలం తాడిచర్ల గ్రామానికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర, కేంద్ర బృందానికి కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు సింగరేణి కార్మికుల, ప్రాంత ప్రజల హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ భరోసా యాత్రకు అందరూ మద్దతుగా నిలవాలనీ ,కాటారం సబ్ డివిజన్లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ స్వాగత కార్యక్రమాన్ని, యాత్రను విజయవంతం చేయాలని కోరారు.








## నిడమనూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లింగయ్య

**నిడమనూరు, అక్షిత న్యూస్:** నిడమనూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి విలేకరి, సీనియర్ జర్నలిస్టు దోసకాయల లింగయ్య నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగయ్య నాయుడుతో పాటు ప్రధాన కార్యదర్శిగా అట్టెం రవి, గౌరవ అధ్యక్షుడిగా దోరేపల్లి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షుడిగా పోతుగంటి శ్రీనివాస్, కోశాధికారిగా చిత్రం ప్రసాద్, కార్యదర్శిగా దోరేపల్లి నాగరాజు , కార్యవర్గ సభ్యులుగా నల్లమోతు శివ , రామడుగు రామ్మూర్తి, బొంగరాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగయ్యానాయుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తన నియామ కానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సోమిడి గ్రామంలో మెయిన్ రోడ్డుపై పందుల స్వైర విహారం

**ఉదయానే గుంపులు గుంపులుగా రోడ్డుపై విహారయాత్ర**

**చోద్యం చూస్తున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు,సిబ్బంది**

**వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62, 63 డివిజన్లో పందుల బెడద తీవ్ర స్థాయికి చేరింది . కాజీపేట నుండి సోమిడికి వెళ్లే మెయిన్ రోడ్డుపైన చెత్తాచెదారం, వ్యర్థాలు వేయడంతో స్వైర విహారం చేస్తూ రోడ్డుపై వెళ్తున్న



వాదనచోదకులకు ఇబ్బందులు కలగజేస్తున్నాయి . రోడ్డుపై పందులు వాహనదారులకు అడ్డంగా పోవడంతో ప్రమాదవశాత్తు కింద పడిపోతున్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అనేక సంఘటనలు ఈ రోడ్డుపై చోటుచేసుకున్నాయి. ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో కాజీపేట నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు ఈ రహదారి గుండా వెళ్తారు. పదుల సంఖ్యలో పందులు ఒకచోట చేరి రోడ్డుపై వెళ్లే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పందుల వలన దోమలు, విషపురుగులు చేలరేగి గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు.

ప్రతిరోజు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని



వాహనదారులు ఈ రోడ్డు గుండ ప్రయాణిస్తున్నారు. బల్దియా సిబ్బంది పట్టింపేలేదనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు . గత కొద్ది రోజులుగా ఈ సమస్య శృతిమించడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఒక్కొక్కసారి బాటసారులపై ఎగబడుతూ చేతిలో ఉన్న వస్తువులను లాక్కెళ్ళడం, స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తున్నారు.

ఇప్పటికైనా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు పందుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై చెత్తాచెదారం వేయకుండా మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు





## ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**కుంటాల, ముధోల్ మండలాల్లో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను పరిశీలించిన కలెక్టర్ భవేశ్ మిశ్రాఆ**

**నిర్మల్ అక్షిత ప్రతినిధి జూలై 12:**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన కుంటాల, ముధోల్ మండలాల్లో పర్యటించి ఎస్ఐఆర్ ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ముందుగా కుంటాల మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ముధోల్ మండలంలోని తరోడ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, రికార్డుల నిర్వహణను స్వయంగా తనిఖీ చేశారు. బీఎల్ఓ యాప్‌లో నమోదవు తున్న వివరాలను పరిశీలించి, ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ అర్హులైన ఓటర్ల వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీలత, తరోడ గ్రామ సర్పంచ్ అరిఫుద్దీన్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు, శుభకార్యాల్లో పాల్గొన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా పర్యటిస్తూ సేవా కార్యక్రమాలు, శుభకార్యాల్లో పాల్గొన్నారు. మొరిపిరాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగపూరి సరోజన చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పీరని వెంకన్న బంధువులైన గంగారపు ఎల్లయ్య--మమత దంపతుల కుమారులు సాత్విక్, సాకేత్ దోతిలా వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను బహుకరించారు.

మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఊళ్లేంగుల ప్రమీల-యాదగిరి కుటుంబంలో హనుమకొండలో నిర్వహించిన హరిణి, అద్వితి నూతన వస్త్ర ఫలాపుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి ఫౌండేషన్ తరఫున నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే ఊకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కందుకూరి జయశంకర్ కుమారుడు శివకృష్ణ--మేఘన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను బహూకరించారు.








ఈ కార్యక్రమాల్లో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, గారె నరేష్, దేశబోయిన ఉపేందర్, ఆశ్రఫ్ పాషా, పెందోటా శివ, మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చేగురి మల్లేష్, వార్డు సభ్యులు పెందోటా శ్రావణి శివ, కైతోజు సోమన్న, దళిత రత్న అవార్డు గ్రహీత పోలేపక బిక్షపతి, మాజీ ఎంపీటీసీ నార్లపురం రాజు, పాము మనోహర్, గిద్దె వెంకన్న, కందుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**- నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం**

**- ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ**

**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:**

నిరుపేదల సొంతింటి కల.. నిజం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవు తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో ఊదరి సుశీల - గోపాల్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ.. నిరుపేదలకు సొంత ఇంటి కల, కలగా ఉండకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ప్రవేశ పెట్టిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందన్నారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకొని ఊదరి సుశీల - గోపాల్ దంపతులు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. గృహప్రవేశం చేసిన అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాచకొండ వెంకటేశం, చెన్నోజు విజయ్ చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊదరి నర్సింహ, ఊదరి స్వామి, ఊదరి రవి, ఐతరాజు శ్రీకాంత్, వల్లబోతు నరేష్, కొంతం మధు, జంగం సందీప్, వల్లబోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూత్‌పల్లిలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్ష

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



సురకట్టి రాజారెడ్డి, డొంకేశ్వర్ మండల తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ నితీష్ కుమార్ రెడ్డి, జీపీవో, గ్రామ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు పశు ఆరోగ్య ఉపకేంద్రానికి పశు సంపద సహాయకుడిగా దాసరి శంకర్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి:**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు పశు ఆరోగ్య ఉపకేంద్రానికి పశుసంపద సహాయకుడిగా దాసరి శంకర్ నియమితులు అయ్యారు. ఈ మేరకు తెలంగాణ పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీలలో భాగంగా ఆయనకు కొండూరులో పోస్టింగ్ లభించింది. గత తొమ్మిది సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో సేవలందించిన దాసరి శంకర్, మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పాడి రైతులు, పశుపోషకుల విశ్వాసాన్ని పొందిన అధికారిగా గుర్తింపు పొందారు.



## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర జెఎల్.బి హరిప్రియ

**జడ్చర్ల, అక్షిత న్యూస్:**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆదివారం మిడ్జిల్ మండలం వేముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 258ను,




వెలుగోముల గ్రామం పోలింగ్ కేంద్రం నెం. 239ను, బైరాన్‌పల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 231 లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు నమోదైన డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించారు. ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో అత్యల్ప డిజిటైజేషన్ నమోదును గమనించిన అదనపు కలెక్టర్ ఏన్యూమరైజేషన్ ఫారాల డిజిటైజేషన్ను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏఈఆర్ఓ/తహసీల్దార్, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బీఎల్ఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





# రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రూ.1.30 కోట్లతో సర్దాపూర్ మార్కెట్ యార్డులో నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన**

**రాజన్నసిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు పండించిన పంటలను భద్రంగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించేందుకు అవసరమైన వసతులను దశలవారీగా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

సర్దాపూర్ మార్కెట్ యార్డులో నిర్మించనున్న ప్రహరీ గోడ పూర్తయితే యార్డు భద్రత మరింత బలోపేతం అవడంతో పాటు మార్కెట్ నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు, వ్యాపారులు, హమాలీలు తదితరులకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు.

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని విప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వేలుమల స్వరూప తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నరసయ్య గౌడ్ మార్కెట్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# అర్హులైన ఓటర్లు ఉండేలా చూడాలి

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని 18, 36, 37 వార్డుల్లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహణను ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, ఫారాల స్వీకరణ అంశాలను



పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.

ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, వేగవంతంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచేసుకునేలా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు.

కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు), ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో (సర్)ను పర్యవేక్షించిన యలమంచి

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ స్థానిక నాయకులు, నివాసితులతో కలిసి మియాపూర్ పరిధిలోని పలు ప్రాంతాలు, మక్తా డివిజన్‌లోని ప్రజా షెల్టర్స్, బీకే ఎంక్లేవ్‌తో పాటు ఇతర నివాస ప్రాంతాలను సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకొని, తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.



అదేవిధంగా, ఎన్యూమరేషన్ ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో కూడా సులభంగా సమర్పించవచ్చని వివరించి, ఫారమ్‌ను ఎలా పూరించాలో మియాపూర్ ప్రజలకు దశలవారీగా స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రావిపాటి వెంకటేశ్వర్లు, రెడ్డమ్మ, గోపాలకృష్ణ, శ్రీనివాస్,ధనుంజయ , ఎంసీ రెడ్డి ,రామకృష్ణ, శ్రీను, నవీన్, వంశీ, ప్రవీణ్, రామ్, శశితో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీకార్యకర్తలు, యువకులు , కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమాన్నీ జయప్రదం చేశారు

## మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలో

# కవయిత్రి బి.లక్ష్మీనరసమ్మకి పురస్కారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు 2026 జూలై 11,12 శని ఆదివారాలలో యుద్దనపూడి సులోచనారాణి సభా ప్రాంగణం కేబీఎన్ కళాశాల ఆవరణ కొత్తపేట విజయవాడ లో నిర్వహించారు ఖమ్మం కు చెందిన కవయిత్రి బుక్కా లక్ష్మీనరసమ్మ ఆమె కవిత శీర్షిక ఆరాధ్య దైవం కి విశిష్ట పురస్కారం లభించింది.

నిమ్మకూరులో జన్మించి నిరుపేదల అభివృద్ధికి కృషి చేసినవాడు.

విభిన్న పాత్రలను అవలీలలుగా పోషించి సినీ వినీలాకాశంలో ధ్రువతారయై నిలిచినవాడు. పేదవాడి అభ్యున్నతకై తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయినాడు. తెలుగు భాష ఔనత్యాన్ని తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని విశ్వవ్యాపితం చేసిన వాడు. రామునిగా శ్రీకృష్ణునిగా పాత్రధారణ గావించి భక్తుల హృదయాలలో దేవునిగా కొలువైనవాడు. ఆడ పడుచులకు అండగా ఆస్తి హక్కులు ప్రసాదించి వారి హృదయాలలో అన్నగా నిలిచినవాడు. సామాన్యుడిగా మొదలై అసామాన్యుడిగా ఎదిగిన యుగ పురుషుడు నందమూరి తారక రామారావు. సమాజమే దేవాలయం అన్న నినాదంతో పేదల సంక్షేమం మహిళల అభ్యున్నతి కోసం అహర్నిసలు తపించారు. తెలుగు కీర్తి తెలుగు టీవీ తెలుగు జాతి ఆత్మగౌరవం సామాజిక న్యాయం ప్రజాస్వామ్య విలువల కోసం ఆయన చేసిన పోరు చిరస్మరనియం.

తన నటన చాతుర్యంతో ఆ బాల గోపాలాన్ని అలరించి ఆశేష జనావళి ప్రశంసలందుకొని భువి నుంచి దివికేగిన మా అన్న ఓ రామన్న

అందుకో మా ఘన నివాళులు

అందించు మాకు నీ ఆశీస్సులు...!!

సాహిత్యమంటే అక్షరాల 'కూర్పు నేర్పు'మాత్రమే కాదు, సమాజ హృదయ స్పందనల సజీవ నాదం. ఆ నాదానికి స్త్రీ స్వరం జత కలిసిన వేళ అది మరింత మానవీయతను మరింత



సౌందర్యాన్ని సంతరించుకుంటుంది. కుటుంబ సంస్కృతుల సంరక్షకులుగా భాషా పరంపరకు జీవనాను భావాలను అక్షర దీపాలుగా వెలిగించే సృజన శీలురని తెలుగు రచయిత్రులు సాహిత్య ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని బి లక్ష్మి నరసమ్మ అన్నారు. తెలుగు రచయితలు అందరిని ఒక వేదికపైకి చేర్చే యత్నంలో భాగంగా 2026 జూలై 11 12 తేదీలలో విజయవాడ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు అద్భుతంగా జరగటం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని వారు అన్నారు.

అహల్లాదకరమైన స్వరాలన్నింటిని ఒకచోట చేర్చి ఆలోచనలకు ఆకారమిచ్చే వేడుకగా మదనమై అనేకమై మేలుకొలుపై సాగే బృంద గానంగా రూపొందించడం నాకు చాలా సంతోషాన్ని కలిగించిందని వారు అన్నారు. ఒక రచయిత్రి కలంలో వెలసిన భావం మరొక హృదయంలో కొత్త వెలుగుతో రగిలించ గలదు. ఒక ఆలోచన ఎన్నో జీవితాలను ప్రభావితం చేయగలదు.

అలాంటిది 1000 మంది కవయిత్రులు ఒకే వేదికపై కలిసి అనుభవాలను ఆశయాలను ఆలోచనలను పంచుకున్నప్పుడు సాహిత్యానికే కాదు సమాజానికి కొత్త దిశలు ఆవిష్కృతమవుతాయని వారు అన్నారు. కవిత శీర్షికను వేదిక మీద చదివి వినిపించిన తర్వాత మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభల అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జివి పూర్ణ చందు గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

మహాసభల ప్రధాన బాధ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్ని దేశాలు అన్ని రాష్ట్రాలు నుండి వచ్చిన నిర్వాహకులు ఈ సభలో పాల్గొన్నారు.

పురస్కార గ్రహీత బి లక్ష్మీ నరసమ్మ పురస్కారం పొందినందుకు ఖమ్మం కవులు రచయితలు మేధావులు ప్రజాసంఘాలు మహిళా సంఘాలు ఇంకా మీరు ఎన్నోసభలలో పాల్గొని మంచి కీర్తి సాధించాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు.

# దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:**

మహబూబ్ నగర్ నగరంలోని లక్ష్మి నగర్ కాలనీలో కొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ ముఖద్వారం ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మన





సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన నిర్వాహకులు, కాలనీ వాసులను ఆయన అభినందించారు. దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో



ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, తిరుమల వెంకటేష్, పెద్దగొల్ల నరసింహులు, కె.కిరణ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ఎస్.సత్యనారాయణ, పి.శంకర్, జి.సుదర్శన్ బాలకృష్ణ నాయకులు మైత్రి యాదయ్య, ఇమ్మడి పురుషోత్తం, గంజి ఆంజనేయులు, ప్రసాద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి డాక్టర్లకు ఘనంగా సన్మానం

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్ :**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమిట్ ఆధ్వర్యంలో ఆదివారం శివ మార్కండేయ దేవాలయం, అయ్యప్ప కొండ మహబూబ్ నగర్ లో పద్మశాలి డాక్టర్స్ కు గణం ఎ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కెంచే సుభాష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి కుకుడాల బాలకృష్ణ కోశాధికారి కడదాసు శ్రీనివాసులు

డాక్టర్లు దేవుళ్ళు లాంటివారు వారి సేవలు చాలా అవసరం వారిని గౌరవించుట చాలా ముఖ్యం అని జిల్లా అధ్యక్షులు కలపడం అయినది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ అంబరీష డాక్టర్ సంతోషిని డాక్టర్ సునీల్ కుమార్ డాక్టర్ లీల డాక్టర్ ఆవీన్ సన్నర్ గుత్తికొండ డాక్టర్ ప్రసన్న గుత్తికొండ డాక్టర్లను జరిగింది, సమాజంలో డాక్టర్లు చాలా అవసరం బీద పద్మశాలి కుల బాంధవులకు మా వంతు సహాయం చేస్తామని డాక్టర్లు చెప్పడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు వన్నెల



శ్రీనివాసులు , భీంపల్లి శ్రీనివాసులు, భోగం చరణ్ తేజ, బోగం వెంకటేష్, గుర్రం కృష్ణ సంయుక్త, పల్నాటి రఘురాములు జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి దాసు వెంకటేశా మరియు పట్టణ పద్మశాలి అధ్యక్షులు పల్నాటి బాలరాజు పాల్గొనడం జరిగింది.

# పొరపాట్లకు తావివ్వొద్దు : పక్కాగా ఓటరు నమోదు

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వలిగొండ/అక్షిత న్యూస్:** ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ నమోదు ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆదివారం వలిగొండ మండలం నాగారం గ్రామంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, బూత్ స్థాయి అధికారుల పనితీరును పరిశీలించి, సర్వే విధానంపై ఆరా తీశారు. ఒక్కో ఫారాన్ని పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోందని, ఒక్కో బృందానికి ఎన్ని ఇళ్లను కేటాయించారని, ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తి చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఫారాన్ని



అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో నింపాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలని, ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి అర్హుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం



సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దశరథ, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ మునుగోడు నూతన అధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీకాంత్



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:** మునుగోడు మండల వాసవి క్లబ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా పల్లెర్ల శ్రీకాంత్ నియమితులయ్యారు.ఉపాధ్యక్షులుగా, గజ్జల నాగేష్, ప్రధాన కార్యదర్శిగా పామునిగుండ్ల నవీన్ కుమార్,,కోశాధికారిగా నీలా వెంకన్న,గౌరవ అధ్యక్షులుగా యడవల్లి సురేష్ కుమార్, గార్లపాటి శ్రీను ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నర్ డాక్టర్ అల్లాడి పరమేశ్వర్, ముక్య అతిధి మార్యాల చంద్రమౌళి గుప్తా, క్యాబినెట్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ క్యాబినెట్ సెక్రటరీ విజయలక్ష్మి,రాష్ట్ర కోశాధికారి నర్సింహా రీజినల్ ఛైర్పర్సన్ బాలమణి, గజ్జల కిషన్,తడకమళ్ళ బిక్షం, చిన్న స్వామి ,ఈశ్వర్ ,మేడం శ్రీను ,యాదయ్య, యాదగిరి, వీరా శంకర్ ,నర్సింహా, సుభాష్, శ్రవణ్, కిరణ్, తడకమళ్ళ శంకర్, స్వాతి ,విజయలక్ష్మి, సత్యవతి ,విశాల ,ఉమా వాసవి ,మాధవి సరస్వతి ,నీరజ ,ప్రశాంతి ,వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు బీఎల్ఏలు కృషి చేయాలి

### మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపు

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా బూత్‌ల వారీగా రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. ఆందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి, రాయికోడ్ మండలాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహించిన మంత్రి, బీఎల్ఏలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, బీఎల్ఏల అనుభవాలు, సూచనలను అడిగి



తెలుసుకున్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఓటర్లతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ నిర్ణీత గడువు జూలై 24లోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి, డిజిటలైజేషన్ కోసం ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) అందజేయాలని తెలిపారు. బూత్‌ల వారీగా బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు. ఈ సమావేశాల్లో పీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జగన్ మోహన్ రెడ్డి, సతీష్, సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి, కేదార్నాథ్, సిద్ధన్న పటేల్, బసవరాజు పాటిల్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.?

# గ్రామ పంచాయతీకి ఎలక్ట్రిక్ పారిశుద్ధ్య వాహనాన్ని అందించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ/ అక్షిత న్యూస్:** ఎలక్ట్రికల్ వాహనం వాడటం వల్ల గ్రామ పంచాయతీలకు వ్యయభారం తగ్గుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు



కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వలిగొండ గ్రామ పంచాయతీకి ఎలక్ట్రిక్ పారిశుద్ధ్య వాహనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వాహనం వినియోగం వల్ల గ్రామ పంచాయతీపై ఇంధన, నిర్వహణ వ్యయ భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, పోలేపాక జానకి రాములు, ఎమ్మె లింగస్వామి వలిగొండ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

# పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుని ఎన్నిక

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా వీరబత్తిని అరవింద్ ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో మొత్తం 410 ఓట్లకు గాను పోలైన ఓట్లు 213 పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో వీరబత్తిని అరవింద్ కు 147 ఓట్లు రాగా, ప్రత్యర్థి ఇప్పకాయల శ్రీకాంత్ కు 62 ఓట్లు, నోటాకు 3 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లనిదిగా తేలింది. అరవింద్



విజయం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీరబత్తిని సత్యనారాయణ, గొనె హరి, పట్టణ అధ్యక్షుడు కొక్కుల సురేందర్, పాము బాలనర్సయ్య, మలి పెద్ది వెంకటేశం, ఎన్నికల నిర్వహణ అధికారులుగా తవుట రామాంజనేయులు, సుదర్శనం, సుధాకర్, మరియు పద్మశాలి కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం వెంటనే పెన్షన్ ఇంటి స్థలం ఇవ్వాలి

### -తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే వారికి వెంటనే ప్రభుత్వం పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిన్న నేలకొండపల్లిలో తెలంగాణ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో మలిదశఉద్యమ నాయకులు తెలగోర్ల లింగస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరాల సత్యనారాయణ హాజరైనారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. కేసులు లేకపోయినా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఫోటోలతో ఉన్న వారిని సైతం గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మలి దశ ఉద్యమ నాయకులు తెలగోర్ల లింగస్వామి బొడ్డు బాబురావు కట్టెకోల వెంకటేశ్వర్లు



కట్టేకోల చిన్నికృష్ణ చిలకల భూషయ్య రామ్మూర్తి వేపూరి సత్యనారాయణ షేక్ సుభాని వడ్లమూడి శ్రీనివాసరావు షేక్ కాసిం సాహెబ్ తేజావత్ బిక్షం కట్టెకోల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే నా జీవితం లక్ష్యం

### మరోక జన్మ ఉంటే ఈ ప్రాంత రుణం తీర్చుకుంటా

### 76 కోట్లతో రైల్వే అండర్ బ్రిడ్జి శంకుస్థాపన

### రోడ్ల భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్:**

తను రాజకీయ ఆరంగేట్రం ఈ ప్రాంత నుండి పెద్ద నాయకుడుని చేసిన నా సొంత మండల ప్రజల రుణం మళ్ళీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుట్టి రుణం తీర్చుకుంటాను అలాగే నా జీవితం లక్ష్యం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే అనిరోడ్ల భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. నార్కట్ పల్లి మండలంలో ఉన్న గ్రామాలకు లీంకు రోడ్లు ఏర్పాటు చేయిస్తానని 4 వేల కోట్ల రూపాయలతో జిల్లాలో రోడ్డు పనులు నడుస్తున్నాయి అన్నారు. 76 కోట్ల రూపాయలతో రైల్వే అండర్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంలతో కలిసి ఆదివారం శంఖు స్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేశారు.

నా చిరకాల కోరిక బ్రాహ్మణ వెల్లంల సొరంగ మార్గం పూర్తి చేస్తామన్నారు. పేదింటి బిడ్డలు ఎవరు కూడా చదువుకు దూరం కావద్దని ప్రాంతానికి మహాత్మా గాంధీ యూనివర్సిటీని తీసుకొచ్చానని ఈ ఏడాది మరి కొన్ని కోర్సులు అదనంగా వచ్చినట్లు పేర్కొన్నారు. ఎవరికైనా ఏ ఆపద వచ్చినా పార్టీలకతీతంగా పనిచేస్తానని హామి ఇచ్చారు. మన రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాలో అతి పెద్ద ధాన్యాన్ని పండించినప్పటికీ రైతులు ఇబ్బందులు కలగకుండా మొదటగా కొనుగోలు చేసి పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు ఏ ఒక్క రేషన్ కార్డు కూడా





అందించలేదని మండిపడ్డారు.

అదేవిధంగా మన ప్రజా ప్రభుత్వం వచ్చినాక అర్హులందరికీ రేషన్ కార్డులు అందించి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న విషయాన్ని వెల్లడించారు. ఇల్లు లేని ప్రజలందరికీ ఇందిర ఇండ్లు అందిస్తమన్నారు. దీవంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉదయం సముద్ర ప్రాజెక్టును శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు.

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చుతనని అదేవిధంగా నార్కట్ పల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించి ఫ్లోరైడ్ రహితంగా మారుస్తానని అన్నారు. సేతు బందు పథకంలో భాగంగా ఈ అండర్ రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రంలోనే మొట్టమొదటిది అన్నారు. 2029 ఎన్నికల్లో అసెంబ్లీ సీట్లు పెరుగుదలతో 117 సీట్లతో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.

150 సీట్లకు కూడా ప్రణాళిక వేస్తున్నామన్నారు. కెసిఆర్ పార్టీ కేవలం 30 నుంచి 40 కే పరిమితం అవుతుందని బిజెపి సింగిల్ డిజిట్ తో కథ ముగిసిపోతుందని జోష్యం చెప్పారు. కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ పేరు బిఆర్ఎస్ మార్పుతోనే బొందలో పడ్డారని గుర్తు చేసారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు పార్టీ పేరు మార్పు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తన జిల్లాకు ఏ విధమైన పనులు చేస్తున్నారన్నారు నేను సైతం అదే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ప్రజా పాలనలో ప్రతి ఒక్క లబ్ధి దారుడికి న్యాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఆర్డిఓ యానాల అశోక్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాయం శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా నాయకులు, బత్తుల ఉషయ్య గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి, సర్పంచులు నేతకాని కృష్ణ, ఎల్లెందుల లింగస్వామి, శిర బోయిన రాజు, నాయకులు గడుసు శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, అయితరాజు యాదయ్య, పులిజాల రవి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

పెబ్బేరు మండల కేంద్రంలో సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించి విజయవంతం చేయాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు, ఓటరు జాబితాలో పేరు లేకపోయిన వారు, చిరునామా మార్పు, పేరు లేదా ఇతర వివరాల సవరణ, తొలగింపు వంటి సేవలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పొందవచ్చని తెలిపారు.

ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ప్రజలకు ఈ కార్యక్రమంపై పూర్తిస్థాయి



అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ చేపట్టిన ఆటో ప్రచారం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి వార్డు, ప్రతి వీధి, ప్రతి కాలనీకి ఈ ప్రచారం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, బాధ్యతా యుతమైన ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించు కునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్ లు సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఈఎంఎస్ సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

### స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను ఇవ్వడం అభినందనీయం.. - అమరావతి ఈఎంఎస్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మండలం రెడ్లకుంట గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అమరావతి ఈఎంఎస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను ఆదివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఫ్యాక్టరీని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం సంస్థలోని ఉత్పత్తి విభాగాలు,యంత్రాలను పరిశీలించి నిర్వాహకులతో



మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి ఇలాంటి పరిశ్రమలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు.

అమరావతి ఈఎంఎస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఏర్పాటు చేసిన వై. అనంతరావు, వై. కరాళ్ బోస్, డాక్టర్ స్టాలిన్లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పరిశ్రమ మరింత అభివృద్ధి చెంది స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన ఉత్పత్తులతో సంస్థ మంచి గుర్తింపు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంస్థ నిర్వాహకులు చైర్మన్ వై అనంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ కారల్ బోస్, సీఈఓ డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడమే లక్ష్యంగా పరిశ్రమను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక యువతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు, స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కార్యదర్శి, కరస్పాండెంట్ కె. కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, స్థానిక నాయకులు, సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY


# ఘనంగా ఏఐటియుసి నాల్గవ జిల్లా మహాసభలు

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలు ఘనంగా జరిగాయి..ఈ మహాసభలకి జిల్లా అధ్యక్షులు మోట పలుకుల రమేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులు గా ఏఐటీయూసీ రాష్ట కార్యదర్శి బి. వెంకటేశం, బిల్డింగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్య దర్శి కోరిమి రాజ్ కుమార్ హాజరయ్యారు...ఈ సందర్భంగా కొరిమి రాజ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లుగా అములు లోకి తెచ్చిందని ఆ, నాలుగు కోడ్ లు కార్మికులను బానిసలుగా చేస్తుందని కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8గంటల పనిదినాలను 12 గంటలకు మార్చడం.సమ్మెను నేరం గా చూస్తూ కార్మికులను జైలుకు పంపేల కేంద్రం చట్టాలు చేయడం అన్యాయమని అన్నారు. 1920లో ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సంపూర్ణ అవగాహనతో ఉన్నటువంటి కార్మిక సంఘము ఏఐటీయూసీ అని అన్నారు.. ఈ సమావేశంలో జెన్కో, ఆర్టీసీ, మున్సిపల్, గ్రామపంచాయతీ, బిల్డింగ్ రంగం, మధ్యాహ్న




భోజన కార్మికులు, సింగరేణి వర్కర్స్, కాంట్రాక్ట్ కార్మికులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, హమాలి,సివిల్ సప్లై హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ఈ మహసభలో 14 తీర్మానాలు చేశారు.. ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా



అధ్యక్షునిగా మోట పలుకుల రమేష్ ,ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి క్యాతారాజు సతీష్ ను ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్, తాళ్ల పోశం, శీను,సుగుణ.. సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా సమితి సభ్యులు శ్రీకాంత్ జోసెఫ్, గులం నబి, పెంట రవి,రాజయ్య పాల్గొన్నారు..

# పేదింటి సొంతింటి కల సాకారం

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలో లబ్దిదారులు బొల్లా ఉపేందర్ రెడ్డి దామరచర్ల మండలం మంగళ్ దుబ్బతండాకు చెందిన లబ్ధి దారులు భూక్య లక్ష్మి, తాళ్ళపల్లి లాజర్, కెజెఆర్ కాలనీకి చెందిన లబ్ధి దారులు ధనావత్ కవిత,, దానవత్ కమిలి

నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ఆదివారం ప్రారంభించారు.

అనంతరం ఇంటింటికి వెళ్లి కుటుంబ









సభ్యులను ఆప్యాయంగా పలకరించి, నూతన గృహాల్లో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రద సొంత నివాసం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తోందన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును సన్మానించిన టీయూడబ్ల్యూజే నాయకులు

**ఖమ్మం, అక్షిత బ్యూరో:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్లమెంటరీ పార్టీ నేతగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టీయూడబ్ల్యూజే (హెచ్‌బి143) టీజేఎఫ్ నాయకత్వం ఖమ్మం బురహాన్ పురంలోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపింది.

టీయూడబ్ల్యూజే నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

పేదల పెన్నిధిగా పేరు గాంచిన రవిచంద్ర రాజకీయాల్లో రాణించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి , ప్రజలకు సేవలందించాలని జర్నలిస్టు నేతలు ఆకాంక్షించారు. పార్లమెంటరీ పార్టీ నేతగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రవిచంద్ర

తనను కలిసిన టీజేఎఫ్ సంఘం జర్నలిస్టు



మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ,తెలంగాణ గొంతును పార్లమెంటులో మరింత బలంగా వినిపిస్తానని, సమకాలీన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజానీకానికి వారధిగా ఉంటానని, తన మీద నమ్మకంతో పార్లమెంటరీ నేత గా నియమించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు.

భవిష్యత్తులో జర్నలిస్టుల కోసం, వారి సంక్షేమం కోసం దీర్ఘకాలిక సమస్యల పరి ష్కారం కోసం తన వంతు పాత్ర పోషిస్తానని రవిచంద్ర హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు సాంబశివరావు, యూనియన్ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టెంజు జిల్లా కార్యదర్శి శెట్టి రజినీ కాంత్, యూనియన్ నాయకులు, జిల్లా బ్యూరోలు హరీష్ రాజు, మందుల ఉపేందర్, వనం నాగయ్య, అమరవరపు కోటేశ్వరరావు, యలగందుల జగదీష్, బండారి శేఖర్, బిక్కి గోపి, సాయి (స్వతంత్ర) , సాయి (ఎన్టీవీ) , కూరపాటి నరేష్, పులి శ్రీనివాస్, నల్లమోతు శ్రీనివాస్, ఎస్వీ రెడ్డి, రామకృష్ణ, మురళి, వుదయం కోటేశ్వరరావు, నాగ శేఖర్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, యాదగిరి, రేపాటి యాదగిరి, జీవన్ రెడ్డి, కెమెరా మేన్లు సుధాకర్, నాగేంద్ర బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు డైరెక్టర్‌గా మునికొండ రాఘవేంద్రరావు ప్రమాణ స్వీకారం

**-మునికొండ రాఘవేందర్ ను ఘనంగా సన్మానించిన నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్**

**కౌడిపల్లి, అక్షిత ప్రతినిధి:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన మునికొండ రాఘవేంద్రరావు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నిరంజన్ దాస్ ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

ప్రమాణ స్వీకారం అనంతరం రాఘవేంద్రరావును కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటని, అలాంటి ప్రతిష్టాత్మక దేవస్థాన పాలకమండలిలో డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేస్ యాదవ్ మాట్లాడుతూ....భక్తుల సంక్షేమం, దేవస్థాన అభివృద్ధి, పారదర్శక పరిపాలనకు మునికొండ రాఘవేంద్రరావు కృషి చేస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మాజీ కౌన్సిలర్ నిరంజన్ దాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో ముందుండే మునికొండ రాఘవేంద్రరావుకు ఈ పదవి



రావడం సంతోషకరమని, ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచాలని కోరుకున్నారు.





# పేదల సేవలో బికేఆర్ ఫౌండేషన్. ముందుంటాం..

**డబల్ ఇండల్లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వాటర్ ప్లాంట్ ప్రారంభం..**

**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** సైబరాబాద్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జూన్ దుండిగల్ సర్కిల్. దుండిగల్ పరిధి డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టి,పి,సి,సి ప్రోటోకాల్ ఌ కోఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ బి కే ఆర్ వ్యవస్థాపకులు బొంగునూరి కిషోర్ రెడ్డి,దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేశ్ హాజరై వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా,మాట్లాడుతూ, ప్రజలకు శు ద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.అలాగే ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ దొంతి మహేష్ ముదిరాజ్ శ్రీధర్ రెడ్డి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు











## కందుకూరు గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే మట్టా!

**కందుకూరు బస్టాండ్ సెంటర్ ప్రారంభం...**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కీ" శే " లు తెలగారపు మల్లయ్య మాస్టర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు విజయ్ బాబు ,కుటుంబ సభ్యులు, మరియు రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "తెలంగాణ వీరనారి , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ )విగ్రహం " ఆవిష్కరణ మరియు బస్టాండ్ సెంటర్ ను ప్రారంభించారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చరిత్ర, పోరాటం, ఆమె అందించిన పోరాట స్ఫూర్తి గురించి ప్రజలతో పంచుకున్నారు.

ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,చాకలి ఐలమ్మ ముని మనవరాలు సంధ్య ఐలమ్మ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,రజక సంఘం అధ్యక్షులు, రజక సంఘం నాయకులు, కమిటీ సభ్యులు,కందుకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నారావు, ఎఎంసీ వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి,సొసైటీ అధ్యక్షులు గొర్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు,బూరుగు రవి,విరివాడ నాగ భూషణం,విరివాడ అపర్ణ, సాయి శ్రీను,కందుకూరు గ్రామ ఇందిరమ్మ కమిటీ,కాంగ్రెస్ కమిటీ, కందుకూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బల్కంపేటలో ఏడంతస్తుల బోనం అద్భుత విన్యాసాలు..

**ఆకట్టుకున్న రామచంద్రయ్య..**

**హైదరాబాద్ (అక్షిత ప్రతినిధి):** ? నగరంలో ఆషాఢ బోనాల సందడి ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాల సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో రామచంద్రయ్య అనే భక్తుడు ఏడంతస్తుల భారీ బోనాన్ని ఎత్తి తన అపారమైన భక్తిని చాటుకున్నాడు. కేవలం తలపై బోనం ఎత్తడమే కాకుండా, తన అద్భుతమైన శారీరక శక్తులతో, కఠినమైన విన్యాసాలు చేసి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. అమ్మవారికి బోనం సమర్పించే క్రమంలో తన దేహదారుఢ్యంతో చేసిన సాహస కృత్యాలు భక్తులను విశేషంగా అబ్బురపరిచాయి. ఏడంతస్తుల బోనాన్ని అవలీలగా మోస్తూ ఆయన ప్రదర్శించిన ప్రతిభ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయ్య ప్రదర్శించిన ఈ అద్భుత భక్తికి, సాహసాలకు ముగ్ధులైన తోటి భక్తులు ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.



## ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే బండారి

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 12:** ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలంది, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బండారి కొనియాడారు. ఆదివారం కేంద్ర విద్యాలయ నెం.1, ఉప్పల్‌లో ఆర్థిక శాస్త్రం (ఎకనామిక్స్) పీజీటీగా 31 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన సల్గుటి చంద్రశేఖర్ రెడ్డి సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేసే సేవలు



అమూల్యమైనవని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగానికి అంకితభావంతో సేవలందించిన సల్గుటి చంద్రశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా తమ అనుభవాన్ని సమాజానికి, విద్యారంగానికి పంచుతూ మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సల్గుటి చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, ఆనందకరమైన పదవీ విరమణ జీవితం కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, మాజీ సహచరులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, మేకల మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఓటు హక్కు సవరణ కార్యక్రమం

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో ప్రజల కు అవగాహన కల్పించే కార్యక్రమంములో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా, చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజే మల్లేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆగం రెడ్డి చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జిల్లా స్పోక్ పర్సన్ కటం సంజీవయ్య, లింగారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజ్, ఉప అధ్యక్షుడు ఆరుట్ల వినీత్ బాబు, ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బిఎల్‌ఏ బిఎల్‌ఓలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు యూత్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
General
నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్
జనరల్

## షాబాద్‌లో ఆరుగురు అమాయకుల హత్య ఘటనపై అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్ర ఆవేదన

**మహేశ్వరం, అనిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా,షాబాద్ ప్రాంతంలో ఆరుగురు అమాయకులను దారుణంగా హత్య చేసిన ఘటన సభ్య సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు తెలిపారు. ఒకే ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం



ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు అలిండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందన్నారు. బాధితుల కుటుంబాలకు

ఈ దారుణ ఘటనకు బాధ్యుడైన రాజ్ కుమార్ అనే నిందితుడిపై చట్టప్రకారం వేగవంతమైన దర్యాప్తు జరిపి, నిష్పాక్షికంగా కేసును విచారించి, అత్యంత కఠినమైన శిక్ష విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రభావాలకు లోనుకాకుండా న్యాయం చేయలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ఉద్యోగం లేదా జీవనోపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించాలన్నారు. నేరస్తులు ఎంతటి వారైనా చట్టం ముందు అందరూ సమానమే అనే సందేశం సమాజానికి వెళ్లేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వీడియతో తెలియజేశారు.

## కుటుంబంతో కలిసి ఎన్యూమరేష్ ఫామ్స్ నింపి ఇచ్చిన లక్ష్మారెడ్డి

**-దొంగ ఓట్లను తొలగిద్దాం మన ఓట్లను కాపాడుకుందాం కేఎల్ఆర్**

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తి చేసేందుకు బి ఎల్ ఓ లు, అధికారులు ఆదివారం కూడా పని చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కొనియాడారు.



ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉపాధి, ఉద్యోగాలు చేసేవారు ఆదివారం సెలవు దినం రోజున వినియోగించుకోవాలని కేఎల్ఆర్ కోరారు. ఈనెల 24తో సర్ గడువు ముగుస్తున్నందున్న ఎన్యూమరేషన్ ఫారమ్స్ ను పూర్తి చేసే బి ఎల్ ఓ కు అందజేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ తరపున ఉన్న బి ఎల్ ఎ లు సైతం అక్రమ ఓట్లను తొలగించేలా అధికార యంత్రాంగానికి, బి ఎల్ ఓ లకు సహకరించాలని కిచ్చెన్న సూచించారు. ఎన్యూమరేషన్ ఫారమ్స్ అందని సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఓటర్ సమగ్ర సవరణ ఫారమ్స్ అందిస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు.

సర్ లో పాల్గొనండి- ఓటును కాపాడుకోండి కేఎల్ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్స్ లో తప్పులు లేకుండా నింపి బి ఎల్ ఓలకు ఇవ్వాలని కోరారు. నిర్లక్ష్యం చేసినా ఓటు గల్లంతు అయ్యే ప్రమాదం ఉందన్నారు. లేదా ఆన్ లైన్ ద్వారా మీఓటును అప్ డేట్ చేసుకోవాలని సూచించారు. దొంగఓట్లను ఏరిపారే ప్రక్రియ సర్ ద్వారా కొనసాగుతుందని. అందువల్ల నిజమైన ఓటర్లు తమ ఓటును కాపాడుకోవాలని కెఎల్ఆర్ కోరారు. చివరి వరకు ఆగకుండా వీలైనంత త్వరగా ఎస్ఐఆర్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## పిసిఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న పోటో, వీడియో గ్రాఫర్స్ టీంకి బలరాం యాదవ్ తోడ్పాటు..

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** ఉప్పల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక పిసిఎల్-6 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టుకు, కాంగ్రెస్ సీనియర్ లీడర్ బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా




పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు బలరామ్ యాదవ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని, స్థానిక అసోసియేషన్ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమీర్‌పేటలో ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సీహెచ్ యాదయ్య

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:**
రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం అమీర్‌పేట గ్రామంలో చాకలి కుమార్ నూతన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్ యాదయ్య రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించి, నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గల్లా యాదయ్య, వార్డు సభ్యులు మంచినీళ్ల శ్రీనివాస్, దప్పు నరసింహ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఎర్ర చంద్రమోహన్, కడల భాస్కర్, ఆవుల రమేష్, తొంట లక్ష్మీ ప్రసాద్, గల్లా అనిల్, సీహెచ్ బాలు, సీహెచ్ వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని, అర్హులందరికీ ఇంద్రమ్మ ఇళ్ల పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.

## భూపాలపల్లి ఏరియా సీఈఆర్ క్లబ్ కార్యదర్శిగా కాపు చంద్రశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:**
సింగరేణి భూపాలపల్లి ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం,రాబోయే కార్యక్రమాలు,క్లబ్ నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా సీఈఆర్ క్లబ్ కార్యదర్శి, కమిటీ సభ్యుల ఎన్నికను నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ మాట్లాడుతూ, క్లబ్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సభ్యులందరి అభిప్రాయాలతో కార్యదర్శిని, కమిటీ సభ్యులను ఎన్నుకోవాలని సూచించారు.

కార్యదర్శి పదవికి కాపు చంద్రశేఖర్ తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించగా, మరెవరూ పోటీకి ముందుకు రాకపోవడంతో, సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను సీఈఆర్ క్లబ్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా యు. శ్రీనివాస్, మధిర కొమరయ్య, క్రీడల కెప్టెన్‌గా పాక శ్రీనివాస్, సాంస్కృతిక






కెప్టెన్‌గా ఆదిచెర్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జి. శ్రీనివాసరావు, ఆర్. శ్రీకాంత్, ఎం.డి. తాజుద్దీన్, టి.చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఏరియా పర్సనల్ మేనేజర్ అధికారికంగా క్లబ్ నూతన కమిటీ ఎన్నికను ప్రకటించారు.

సీఈఆర్ క్లబ్ నూతన కమిటీ ఒక సంవత్సరం పాటు బాధ్యతలు నిర్వహిం చనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నూతన కార్యదర్శికి సభ్యులు అభినందనలు తెలియజేసి, క్లబ్ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ విశ్రాంత్ కుమార్ , సాయి కృష్ణ, వంశి , సందీప్ ,దీప పొద్దర్ , క్లారికల్ స్టాఫ్, మల్లేపల్లి రవి , ప్రణయ్ సాగర్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు, బేతేల్లి మధుకర్ రెడ్డి, వివిధ సంఘాల యూనియన్ నాయకులు, సి ఇ ఆర్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులూరులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేత నాగులూరు గ్రామ ప్రజలు. ప్రజా ప్రతినిధులు..**

**కుత్బుల్లాపూర్,అక్షిత ప్రతినిధి:**
సైబరాబాద్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జూన్ దుండిగల్ సర్కిల్ పరిధి నాగులూరు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు మౌలిక సమస్యల పరిష్కారం కోసం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కు,గ్రామ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ఇటీవల నాగులూరు గ్రామంలో పర్యటించిన సందర్భంగా అక్కడి సమస్యలను స్వయంగా పరిశీలించానని, గ్రామ పరిస్థితులపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. నాగులూరు,రాయలాపూర్ రహదారి, బస్‌స్టాప్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, నాగులూరు గ్రామానికి రేషన్ షాప్ మంజూరు చేయడం, స్మశాన వాటిక ఏర్పాటు



చేయడం కోసం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ బీజేపీ నాయకులు రాజ్ కుమార్, నాగేంద్ర బాబు, నాగులూరు గ్రామస్థులు తుడుం మధు, సాయి కుమార్, హరీష్, దుర్గాప్రసాద్, శ్రవణ్, అబ్దుల్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన కాసర్లకోటయ్యకు సన్మానం

**అక్షిత న్యూస్ మునగాల:**
మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. సీనియర్ నాయకులైన కాసర్ల కోటయ్య కు సరైన సమయంల. ఈ అవకాశం లభించడం సంతోషదాయకమని అలాగే మండలంలో. అన్ని గ్రామాల్లో. ఉన్న కార్యకర్తలకు అందుబాటులో ఉండి. ప్రభుత్వానికి పార్టీకి అనుసంధానంగా. ఉండి అభివృద్ధికి సహకరించాలని అలాగే అందరి మన్ననలు పొందేలా. తమ వంతు. కృషి చేయాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డ బోయిన .ప్రశాంత్. వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా. . సీనియర్ నాయకులు రేపూరి బాబు వీరబోయిన వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ద్వారానే సకలజనుల సమస్యలకు పరిష్కారం

**-పలువురు వక్తలు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
దేశంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ద్వారానే సకలజనులు సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ సర్వజన ఫోరం( టీఎస్ డి ఎఫ్) ఆధ్వర్యంలో సుదీర్ఘ సమాలోచన చర్చ వేదిక పేరుతో జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత మహనీయులైన పలువురు నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిఎస్డిఎఫ్ సమన్వయకర్త ఎం సంగమేశ్వర రావు అధ్యక్షతన జరిగిన చర్చ వేదికలో మరో సమన్వయకర్త ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ స్థితిగతుల కారణంగా ప్రజల ఆకాంక్షలు ఫలితంగా సామాజిక అసమానతలు నిరుద్యోగం అవినీతి తాండవిస్తున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నైతిక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు పూలే సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మన అందరి లక్ష్యాన్ని ఈ సుదీర్ఘ చర్చా వేదిక నిర్దేశిస్తుంది అన్నారు. ఇంకో సమన్వయకర్త సూరి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో అంతకుముందు బహుజనుల బ్రతుకు పుస్తకాల ఎలాంటి చరిత్ర తో తెలిసిందే అన్నారు నేడు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ పరిస్థితిని గమనిస్తుంటే బహుజనులకు నిజంగానే స్వాతంత్ర్యం వచ్చిందా అనే అనుమానాలు కలుగుతున్నాయి అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ బద్రు నాయక్ మాట్లాడుతూ సమాజంలో ఎటువంటి అసమానతలు లేకుండా సామాన్య ప్రజలందరి జీవితాలు మారాలంటే ఎవరి దామాషాను అనుసరించి వారికి తగిన వాటాలు లభించాలని కోరుకునే




వాళ్లందరూ ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని అవశ్యకతను గుర్తించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర భాయ్ దళిత సంక్షేమ సంఘం నాయకులు నకిరికంటి సంజీవరావు ఎంపీజె జిల్లా అధ్యక్షులు షేక్ కాసిం నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను ఎస్సీ ఉపకులాల నాయకులు ఆంతోని సురేష్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు కేశవ నాయక్ రాజేష్ నాయక్ కిషన్ నాయక్ కృష్ణా నాయక్ రవీంద్ర నాయక్ దశరథ నాయక్ రమేష్ నాయక్ నాగేశ్వరరావు నాయక్ అనిల్ నాయక్ వీరన్న నాయక్ బాబురావు నాయక్ రజక సంఘం నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు వీరభద్రం కోటయ్య రేగళ్ల సీతారాములు బహుజన జేఏసీ నాయకులు వీరప్రసాద్ లక్ష్మణ్ కొమ్ము ప్రసాద్ వెంకటేశ్వర్లు యోనా శేషయ్య సేవాలాల్ సేన నాయకులు రాంబాబు నాయక్ నెహ్రూ నాయక్ బంజారా ఉద్యోగ సంఘం నాయకులు శోభన్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ న్యాయ సలహాదారులు వీరన్న నాయక్ వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు త్రివేణి భవాని జ్యోతి కళావతి లక్ష్మి కల్పన శ్రీదేవి సుధా తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై బీఆర్ఎస్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**-ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారమే చర్యలు : జగ్గారెడ్డి**

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న లోపాలకు బాధ్యత వహిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చే సూచనలను యథాతథంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాల వల్ల ప్రజాధనం భారీగా నష్టపోయిందని ఆరోపించిన జగ్గారెడ్డి, ఆ విషయంపై బీఆర్ఎస్ నాయకులు ముందుగా ప్రజలకు వివరణ ఇచ్చి క్షమాపణ చెప్పాలని అన్నారు. రైతులకు




మేలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ రాజకీయ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై కూడా ఆయన విమర్శలు చేశారు. గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటల, కాళేశ్వరం అంశంలో కేసీఆర్, హరీశ్‌రావులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కేసీఆర్, హరీశ్‌రావులను ఎన్‌డీఎస్‌ఏ ముందు హాజరుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు యువతను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, హింసాత్మక రాజకీయాలకు ఆ పార్టీ నాయకత్వమే కారణమని జగ్గారెడ్డి విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ వ్యవహారంపై స్పందిస్తూ, అక్కడి పరిస్థితులపై పార్టీ స్థాయిలో సమగ్ర సమీక్ష కొనసాగుతోందని చెప్పారు. నాయకుల అభిప్రాయాలను సేకరించి నివేదికను అధిష్ఠానానికి అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అభిప్రాయ భేదాలు, చర్చలు సహజమని, వాటిని బహిరంగంగా చర్చించడం తమ పార్టీ ప్రత్యేకత అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై అవగాహన

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 12:** మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్‌లో ఆదివారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు, 9వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు



తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ, కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదుతో పాటు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చంద్రిక, పీఎంసీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చి. అజయ్ రెడ్డి, పీఎంసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాడేగి సాయిరామ్ గౌడ్, పీఎంసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గా, బోడేగే ఉదయ్ రాజ్, దుబ్బాక నటరాజ్, ఎర్ర నరసింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేశ్వర శివాలయానికి మకర తోరణం విరాళం...

-దాత గంగారెడ్డి కుటుంబానికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు

**లోకేశ్వరం, జూలై 12 అక్షిత న్యూస్:**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని లోకేశ్వర శివాలయంలో మకర తోరణం ఏర్పాటుకు మండల కేంద్రంనికి చెందిన దాత కేతాడి గంగారెడ్డి,కుటుంబ సభ్యులు పెద్ద మనసు చాటుకున్నారు. ఆలయ అలంకరణ, అభివృద్ధిలో భాగంగా మకర తోరణం తయారీ కోసం రూ. 21,000/-(ఇరవై ఒక్క వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా లోకేశ్వర శివాలయ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్వామివారి మకర తోరణం కోసం పెద్ద మొత్తంలో విరాళం అందించిన కేతాడి గంగారెడ్డి గారికి,వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆ పరమశివుని ఆశీస్సులు దాత కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు...



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073